అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కష్టకాలంలో ఇలా పలికేవారు: "లా ఇలాహ ఇల్లల్లాహ్, అల్ అజీముల్ హలీమ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ రబ్బుల్ అర్షిల్ అజీమ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ రబ్బుస్సమావాతి వ రబ్బుల్ అర్ది, వ రబ్బుల్ అర్షిల్ కరీమ్ (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన మహాన్నతుడు, మహాసహనశీలుడు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన మహా సింహాసనానికి అధిపతి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన ఆకాశాలకు ప్రభువు మరియు భూమికి ప్రభువు మరియు ఘనమైన సింహాసనం యొక్క అధిపతి)

ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కష్టకాలంలో ఇలా పలికేవారు: "లా ఇలాహ ఇల్లల్లాహ్, అల్ అజీముల్ హలీమ్,
లా ఇలాహ ఇల్లల్లాహ్ రబ్బుల్ అర్షిల్ అజీమ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ రబ్బుస్సమావాతి వ రబ్బుల్ అర్ది, వ రబ్బుల్ అర్షిల్ కరీమ్ (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన మహాన్నతుడు, మహాసహనశీలుడు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన మహా సింహాసనానికి అధిపతి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన ఆకాశాలకు ప్రభువు మరియు భూమికి
ప్రభువు మరియు ఘనమైన సింహాసనం యొక్క అధిపతి)." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రమైన బాధ, కష్ట సమయాలలో ఇలా పలికేవారు: "అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు." అంటే, నిజానికి, ఒక్క అల్లాహ్ మాత్రమే ఆరాధనలకు అర్హుడు; "ఆయన మహోన్నతుడు" అంటే, ఆయన స్థితిలో, లక్షణాలలో, కార్యాలలో గొప్పతనాన్ని కలిగి ఉన్నవాడు; "అత్యంత సహనశీలుడు" అంటే, పాపి చేసిన తప్పులకు వెంటనే శిక్షించడు; ఆయన ఎంతో శక్తి కలిగి ఉన్నా, అతడిని క్షమించవచ్చు లేదా ఆలస్యంగా శిక్షించవచ్చు. ఆయన ప్రతిదీ చేయగల సమర్ధుడు. "అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయన మహా సింహాసనానికి అధిపతి" అంటే, ఆయన మహా సింహాసనాన్ని సృష్టించినాడు; "అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు, ఆయనే ఆకాశాలకు ప్రభువు మరియు భూమికి ప్రభువు" అంటే, ఆయన వాటిని సృష్టించినాడు, వాటిలో ఉన్న ప్రతిదానికీ అధిపతి, నిర్వహణదారుడు, పాలకుడు ఆయనే తనకు తోచిన విధంగా వాటిని నియంత్రిస్తాడు; "ఘనమైన సింహాసన అధిపతి" అంటే, ఆయన మహా సింహాసనాన్ని సృష్టించినాడు.

http://sunnah.global/hadeeth/te/show/5141